నమస్తే తెలంగాణ
నిజామాబాద్
3 నిజామాబాద్, గురువారం 31 అక్టోబర్ 2024 NIZAMABAD

# వెలుగుల ఉషస్సు

- నేడే దీపావళి పర్వదినం
- మార్కెట్లకు పండుగకళ
- పూలకు, పటాకులకు ఫుల్లు గిరాకీ



**భారతీయ సంస్కృతిని** ప్రతిబింబించేవి పండుగలు. వాటిలో కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి ఆనందోత్సహాలతో సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. నరకాసురుడిని సంహరించిన తర్వాతి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే, లంకలో రావణుని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకుంటారని రామాయణం చెబుతున్నది. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమావాస్య కావడంతో, చీకటిని పారదోలుతూ ప్రజలు దీపాలతో తోరణాలు కట్టి బాణాసంచా కాల్చి వేడుక చేసుకుంటారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది. విజయానికి ప్రతీకగా భావించే దీపావళి పండుగకు ఉమ్మడి జిల్లా ముస్తాబైంది.

–సుభాష్‌నగర్/కామారెడ్డి, అక్టోబర్ 30





పూజాసామగ్రి, పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

## మార్కెట్లు కిటకిట..

ఉమ్మడి జిల్లాలోని మార్కెట్లు బుధవారం కిటకిటలాడాయి. కామారెడ్డితో పాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాలలో దీపావళి కొనుగోళ్ల సందడి నెల కొంది. రకరకాల ప్రమిదలు, బంతి పూలు, గుమ్మడి కాయల విక్రయాలు జోరుగా సాగాయి. పటాకుల దుకాణాలు రద్దీగా మారాయి. స్వీట్ల దుకాణాలు, జన రల్ స్టోర్స్, పూల దుకాణాలు పొద్దంతా కిటకిటలాడాయి. కామారెడ్డిలోని జేపీ యన్ రోడ్, సుభాష్‌రోడ్, తిలక్ రోడ్, సిరి సిల్లా రోడ్, స్టేషన రోడ్ సందడిగా మారాయి. నిజామాబాద్‌లో రెండ్రోజుల ముందు నుంచే దీపావళి విక్రయాలు జోరందుకున్నాయి. ఖాతా పుస్తకాలు, లక్ష్మి ప్రతిమలు, ప్రమిదలు, అరటిచెట్లు, పూలు, పండ్లకు డిమాండ్ నెలకొంది. పూలాంగ్, వర్ని చౌరస్తా, కంఠేశ్వర్, బైపా స్‌రోడ్, వినాయక్‌నగర్ తదితర ప్రాంతా ల్లో తీవ్ర రద్దీ కనిపించింది.



లక్ష్మీదేవి ప్రతిమలు కొనుగోలు చేస్తున్న మహిళలు

## ప్రముఖుల శుభాకాంక్షలు

దీపావళి పండుగ సందర్భంగా మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హను మంతు, ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తన లోని అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలు వెలి గించుకోవాలనే తాత్వికతను దీపావళి పండుగ మనకు అందిస్తుందన్న ప్రశాంత్‌రెడ్డి.. ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## లక్ష్మీపూజ

దీపావళి నాడు లక్ష్మీదేవిని పూజించటం సంప్ర దాయం. వ్యాపారులు, సుహాసినులు లక్ష్మీదేవిని పూజించి ధూపదీప నైవేద్యాలు సమర్పించడం అన వాయితీగా వస్తున్నది. ఈ రోజున వ్యాపారసంస్థల్లో కొత్త లెక్కల పుస్తకాలు మొదలు పెడతారు. ఆశ్వ యుజ బహుళ అమావాస్య గురువారం స్వాతి నక్షత్రం రావటం విశేషమని వేద పండితులు చెబు తున్నారు. ఉదయం 9 నుంచి 11గం.ల వరకు గాది పూజలు, మధ్యాహ్నం 2 నుంచి అర్ధరాత్రి వరకు గృహాల్లో, వ్యాపార సముదాయాల్లో ధనలక్ష్మీ పూజలు చేసుకోవాలని సూచించారు.






# రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం విద్యార్థుల దీక్ష

ఖలీల్‌వాడి, అక్టోబర్ 30: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి లను వెంటనే విడుద చేయాలని విద్యార్థులు నిజామాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బుధవారం దీక్ష చేపట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఆందో ళనకు భారీగా హాజరైన విద్యార్థులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. అధికా రంలోకి రాగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పెట్టారని, కానీ ఇప్పటికీ విడుదల చేయలేదని విమ ర్శించారు. రాష్ట్రంలో లిక్కర్‌కు మంత్రి ఉండొచ్చు కానీ, సమాజాన్ని మార్చే విద్యావ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. పెరిగిన ధర లకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, హాస్టళ్లలో మౌలిక వస తులు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించక పోతే ఎమ్మెల్యే ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎస్‌ఎఫ్‌ఐ ప్రతిని ధులు రమేశ్‌బాబు, విఘ్నేశ్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నేతలు, కార్యకర్తలు

# బీఆర్‌ఎస్ సంబురాలు

ఖలీల్‌వాడి, అక్టోబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై మోపాలనుకున్న రూ.18.50 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని విజయవంతంగా అడ్డుకోవడంపై బీఆర్‌ఎస్ నేతలు బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబురాలు జరుపు కొన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిజామాబాద్‌తో పాటు ఆర్మూర్, మోర్తాడ్ తదితర మండ లాల్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా ఆదేశాల మేరకు నిజా మాబాద్‌లోని పార్టీ కార్యాలయంలోనూ సంబురాలు నిర్వ హించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మాట్లా డుతూ.. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపకుండా పెంపు ప్రతిపాదనలను రద్దు చేసిన ఈఆర్‌సీకి బీఆర్‌ఎస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. రూ.18500 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించడంలో కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు, నేతల కృషి చాలా ఉందన్నారు. డిస్కంల ద్వారా గత పది నెలల్లో రూ.18500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే, ప్రధానప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ వాటికి వ్యతిరేకంగా పోరాడి ఈఆర్‌సీని ఒప్పించి విజయం సాధించిందన్నారు. పదేండ్లలో కేసీఆర్ విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి, ఎంత ఖర్చుకైనా వెనుకాడ కుండా నిరంతర విద్యుత్ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు రాంకిషన్‌రావు, సిర్ప రాజు, సూదం రవిచందర్, దండు శేఖర్, సత్యప్రకాశ్, మురళి, ఇక్బాల్, రాజు, గంగామణి, శంకర్, రవి, ప్రసాద్, సంతోష్, శివకుమార్, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం చేపట్టిన ఫీజు దీక్షలో పాల్గొన్న విద్యార్థులు



మోర్తాడ్‌లో పటాకులు కాలుస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

# రైతులకు ఇచ్చిన హామీలు ఏమైనయ్?

## మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

మద్నూర్, అక్టోబర్ 30: రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల తర్వాత వారిని మోసం చేసిందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే విమర్శించారు. మద్నూర్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన 'రైతన్న కోసం రణం బాట' కార్యక్ర మంలో షిండే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు సంధించారు. పది నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా లేక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు రైతు ల వద్దకు వెళ్లి తమ ప్రభుత్వం వస్తే ఎకరానికి రూ.15 వేలు, డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు అదే నాయ కులు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌కు వెళ్లి ధర్నా చేయాలని సూచించారు. అయితేనే ఎమ్మెల్యే.. ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్తారని, అప్పుడు రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. రూ.4 వేల పింఛన్ ఇస్తామన్న కాంగ్రెస్.. పది నెలల పాలనలో ఒక్కొక్కరికీ రూ.20 వేల బాకీ పడిందన్నారు. ప్రస్తుతం రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యో గులు.. కేసీఆర్ పాలనే చాలా బాగుండే అని అంటున్నా రని తెలిపారు. బీఆర్‌ఎస్ పోరాటంతోనే కరెంట్ చార్జీల బాదుడు తప్పిందని, ఇందుకు కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబ రాలు జరుపుకున్నారు. బీఆర్‌ఎస్ నేతలు బన్సిపటేల్, సురేశ్, విజయ్‌కుమార్, నీలుపటేల్, విజయ్‌పటేల్, గఫర్, రవి, నాగేశ్, రాజు, మారుతి పాల్గొన్నారు.



రైతురణం కార్యక్రమంలో మాట్లాడుతున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే







